

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 13 మే 2022

27న జాబ్ మేళా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
జిల్లాలోని నిరుద్యోగులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 27, 28వ తేదీన ఎన్ ఎస్‌టీఐ శివంరోడ్డు విద్యానగర్ హైదరాబాద్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్.పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు kaushalmahot-sav. nsdcdisital. org నందు రిజిస్టర్ చేసుకొని సూచించిన తేదీలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.5	24.2
సూర్యాపేట	41.1	28.5
యాదాద్రిభువనగిరి	40.1	30.5

పాఠశాలలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమం కింద పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు వేగవంతం చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మన ఊరు - మన బడి, మనబస్తీ - మనబడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పెండింగ్ పనులపై పంచాయతీరాజ్, అర్ అండ్ బి, విద్య,మౌలిక వసతులు, అర్. డబ్ల్యుఎస్ శాఖల ఈఈలు, డీఈలు, ఏఈలు, ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి మండలంలో రెండు పాఠశాలలు చొప్పున మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో చిన్న చిన్న పనులు వుంటే త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధంగా మోడల్ పాఠశాలలు కాకుండా మొదటి విడత ఎంపిక చేసిన పాఠశాలల పనులు కూడా జూన్‌లో పాఠశాలల పునః ప్రారంభం కావటానికి ముందే పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారీగా పెండింగ్ పనుల పై సమీక్షించి పనులు పురోగతి పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి లో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 30 లక్షలు పై బడిన టెండర్ పిలవని పనులు తొందరగా టెండర్ ఖరారు చేసి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తమకు కేటాయించిన మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌లు, సర్పంచులను సమన్వయం చేసుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలలకు చిన్న చిన్న పెయింటింగ్ వర్కులు తొందరగా వేయించి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన తెలిపారు. పనులు పూర్తి అయిన పాఠశాలల ప్రారంభానికి స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకొని ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, డీఈవో బిక్షపతి, పంచాయతీరాజ్ ఎస్ఈ జిజెబిఎల్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పండేవన్నీ..ఫలాలు కావు

నిగనిగలాడే మామిడి పండు చూస్తే క్షణమైనా ఆగలేం. వాటి రుచిని అస్వాదించేదాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆత్రుమే వద్దంటున్నారు నిపుణులు. రంగుచూసి మోసపోవద్దని సూచిస్తున్నారు. తిని ఆనారోగ్యం కొనితెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నారు. అది రసాయనాల ద్వారా మగ్గబెట్టారో.. లేదో తెలుసుకొని కొనుగోలు చేయాలంటున్నారు. పండేవన్ని పండ్లు కావని.. దాని వెనుక రసాయనాల ప్రభావం ఉంటుందని తెలుసుకోవాలంటున్నారు. కొనే ముందు కొన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

- మామిడి పండ్లపై రసాయనాల ప్రభావం విపరీతంగా వినియోగం
- పోషకాలు తగ్గి.. విషపూరితంగా మారుతున్న వైనం
- ప్రజారోగ్యానికి విఘాతం
- ప్రట్టించుకోని యంత్రాంగం



నవతెలంగాణ- నల్లగొండ
మామిడి పండ్లను ఫలరాజు అంటారు. పండ్లలోనే అగ్రస్థానం ఇస్తారు. పిల్లల నుంచి పెద్దవారు వరకూ మామిడి పండ్లు అంటే లొట్టలేసుకొని తింటారు. అయితే పండ్లను రసాయనాలతో మగ్గించి వ్యాపారులు అంటగడుతున్నారు. ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన కాల్షియం కార్బైడ్ తో పాటు ఇధిలిర్, సల్ఫర్ వంటి రసాయనాలను పండ్లను మగ్గబెట్టేందుకు వినియోగిస్తున్నారు. దీంతో పండ్లలో పోషకాలు తగ్గడమే కాకుండా అవి విషపూరితంగా మారుతున్నాయి. ఇథిలిన్ ద్రావణాన్నినీటిలో కలిపి మామిడి కాయలపై చల్లుతున్నారు. దీంతో అవి రసాయనికలత కృత్రిమంగా మగ్గుతున్నాయి. అనారోగ్యానికి కారణంగామిగులుతున్నాయి. ప్రధానంగా కాల్షియం కార్బైట్స్‌ను వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మనిషికి అత్యంత చేటు తెచ్చే రసాయనమిది. అయితే ఒక్క మామిడికే కాదు.. అరటి, సపోట, బొప్పాయి. ఏపిల్,జామ ..ఇలా అన్నింటికీ రసాయనాలనే వాడుతున్నారు. చివరకు కాయలను పక్వానికి తెచ్చేందుకు సూదిమందు వాడుతుండడం విచారకరం. జిల్లాలో నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు దేవరకొండ ,మిర్యాలగూడ, హాలియా, చండూర్, పండ్ల విక్రయాలు సాగుతున్నాయి. ప్రత్యేకించి పండ్లను విక్రయించే మార్కెట్లు సైతం ఉన్నాయి. జాతీయ రహదారితో పాటు అంతర్ జిల్లా రహదారుల వెంబడి వీటి విక్రయాలు సాగుతున్నాయి. ప్రతిరోజూ జిల్లా కేంద్రంలోని మార్కెట్ కు వచ్చిన తరువాత అన్ని పట్టాణాలకు సరఫరా జరుగుతోంది. అయితే ఎక్కడా సంప్రదాయ పద్ధతితో పండ్ల రకాలను మగ్గించే ప్రయత్నం చేయడం లేదు. రసాయనాలను కృత్రిమంగా వినియోగిస్తున్నారు. ప్రజారోగ్యానికి తీరని భంగం కలిగిస్తున్నారు.

పదుల సంఖ్యలో కేంద్రాలు..

జిల్లాలో పండ్లను మగ్గబెట్టిన కేంద్రాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రం సిండికేట్ గా ఏర్పడి వ్యాపారులు వీటి విక్రయిస్తున్నారు. ఇక్కడ రోజుల తరబడి పండ్లను నిల్వ ఉంచుతారు. డిమాండ ను బట్టి మగ్గబెడతారు. సరఫరా చేస్తారు. సాధారణ రోజుల్లో ప్రతిరోజూ 50 టన్నుల వరకూ అరటిపండ్లు, పది టన్నుల వరకూ ఆపిల్ పండ్లు,కమలాపండ్లు, మూడున్నర టన్నుల వరకూ సపోట, జామ, ఇతరత్రా పండ్లు వినియోగిస్తున్నట్టు సమాచారం. వేసవిలో మాత్రం దాదాపు 45 రోజుల పాటు సగటున 100 టన్నుల మామిడిని వినియోగిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

ఆరోగ్యంపై ప్రభావం...

రసాయనాలతో మగ్గించిన పండ్లతో అనారోగ్య సమస్యలు అధికం. వాటిని తినడం వల్ల కడుపులో వికారం ఏర్పడుతుంది. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడతారు.రక్తహీనత, రక్తపోటు వంటి సమస్యలు వస్తాయి. కాళ్లలో సూదులు గుచ్చుతున్నట్లు.. అరచేతిలో, అరకాళ్లలో చర్మ వ్యాధులు సంక్రమిస్తాయి. తలనొప్పి, అలసట, నరాల సమస్యలు తలెత్తుతాయి. ఊపిరితిత్తులు, మూత్రాశయ వ్యాధులు సంక్రమిస్తాయి. మూత్రపిండాలు దెబ్బతినడమే కాకుండా కేన్సర్ వచ్చే అవకాశమేంది. మానసిక వ్యాధులు కూడా సంక్రమిస్తాయి. కనురెప్పల వాపు వంటికంటి సమస్యలు వస్తాయి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఏ,సీ,ఈ,కే విటమిన్లతో పాటు ఫోలెట్ వంటి పోషకాలు మామిడిలో మిళితమై ఉంటాయి. రుచితో పాటు ఆరోగ్యం ఇవ్వడంలోనూ ముందంజలో ఉంటాయి. చర్మం, జుట్టు సంరక్షణలో ఇవి క్రియాశీలకంగా పనిచేస్తాయి. అయితే ఈ ప్రయోజనాలన్నీ చేకూ రాలంటే తినే ముందు మామిడిపండ్లను గంట నుంచి రెండు గంటల వరకూ నీటిలో నానబెట్టాలి. వెంటనే తినాలనుకునే వారు.. కనీసం పావుగంటైనా నానబెట్టాలని సూచిస్తున్నారు.

అనారోగ్యం కొని తెచ్చుకున్నట్టే... రమేష్, వైద్యాధికారి, నల్లగొండ



అజాగ్రత్తతో వ్యవహిరించి పండ్లను కొనుగోలుచేస్తే అనారోగ్యం కొని తెచ్చుకున్నట్టే. రసాయనాలతో మగ్గించిన పండ్లు ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. శరీరంలో ఆక్సిజన్ లెవల్స్ తగ్గుతాయి. మెగ్నీషియం, కార్బన్స్ ప్రభావం ఎక్కువై అనారోగ్యం తలెత్తుతంది. ప్రధాన అవయవాలపైనా పెను ప్రభావం చూపిస్తాయి. అందుకే తాజా పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- వైద్యారోగ్యశాఖ కమిషనర్ రమేష్



నవతెలంగాణ-మిర్యాలగూడ
రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యారోగ్యశాఖ కమిషనర్ కేవీ.రమేష్ అన్నారు. మిర్యాలగూడ ప్రాంతీయ ఆస్పత్రిని శుక్రవారం ఆయన సందర్శించారు. జిల్లాలోని అన్ని ప్రాంతీయ ఆసుపత్రుల సూపర్డెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపరిచి రోగులకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతం ఆసుపత్రిలో 100 పడకలతో అదనంగా మరో భవనాన్ని నిర్మిస్తున్నామని, ఇందుకు సరిపడా వైద్యులు వైద్య నీ బ్బం ది ని నియామకాలం జరుపుతామని తెలిపారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. శిశువులకు ఐసీయూ ప్రత్యేకంగా నిర్మించామని, ఇందులో 42 పడకలు ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట డిసిహెచ్ఎస్ మాతృనాయక్, సూపర్డెంట్ శ్రీనివాస్ సమరుద్, ఆర్ఎంవో రాంబాబు, వైద్యులు జిగేందర్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

- 22న కలెక్టరేట్ ముందు ధర్నా
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్లగొండ
ఐకేపీ, వీఓఏల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 26 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఐకేపీ, వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు కే.శరత్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో 18 వేల మంది వీఓఏలు 40 లక్షల డ్వాక్రా సంఘాల మహిళలను సామాజికంగా ఆర్థికంగా ముందు తీసుకుపోవడంలో ఐకేపీ, వివోఏలు గొప్ప పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి వారి సమస్యల పట్ల ప్రభుత్వం ఇంత మొండిగా నిర్లక్ష్యంగా ఉండడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఐకేపీ, వీఓఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం సమ్మె పట్ల కాలయాపన ఇలాగనే కొనసాగితే ఈనెల 22న కలెక్టరేట్ ధర్నా చేస్తామని అప్పటికి దిగి రాకపోతే సమరశీల పోరాటం తప్పదని హెచ్చరించారు. మండుటెండల్లో ఆడబిడ్డలు తమ తోటి ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతుంటే సీసీలు ఏపీఎంలు వారి పట్ల కక్షపూరితంగా వివరించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సైదాబీ,ఎం జంగయ్య ఎం అహల్య వై కోటిరెడ్డి,ఎం మంగమ్మ,టి పద్మ ,జె లలిత,లక్ష్మిసువర్ణ,మునినాయక్, భద్రయ్య, నిర్మల, జి సంతోష,జి వెంకన్న,ఏ శ్రీదేవి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు



నవతెలంగాణ-చండూర్
చండూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మునుగోడు వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాశులను, ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ధాన్యాన్ని తాలు లేకుండా తూర్పార పట్టుకోవాలని తెలియజేశారు. తేమ 17 శాతంలోపు వచ్చే విధంగా ఆరబెట్టుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఎప్పటికప్పుడు లారీలు, బస్తాలు సమకూర్చుకొని వీలయినంత త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో ఇంకా వర్షం వచ్చే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెప్పినందును కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపాలన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోని కుప్పలు తడవకుండా పట్టాలు కప్పుకునే విధంగా రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీ మీటింగ్ హాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులతో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పామ్ ఆయిల్ వేసుకునే రైతులు వివరాలు సేకరించి రైతులతో మాట్లాడి సంబంధిత ఉద్యానవన శాఖ అధికారికి వివరాలు అందించి పామాయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని తెలిపారు. పీఎం కిసాన్ కేవైసీ చేసుకొని రైతులను గుర్తించి వెంటనే చేసుకునే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీ.మల్లేష్, మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



నవతెలంగాణ-మద్దిరాల
తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోకల్యాణలక్ష్మీ, షాదీముబారక్ 29 మంది లబ్దిదారులకు చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో 1089 మందికి 9 కోట్లా 81 లక్ష రూపాయలు కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశామన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.అనంతరం మండలకేంద్రం నుండి ముకుందాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లా 55లక్షలతో మంజూరైన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మండలపరిధిలోని పోలుమల్ల గ్రామం నుండి ముకుందాపురం వరకు కోటీ 33 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన పోలుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 లక్షలతో అదనపు తరగతి గదిని, దళితకాలనీలో పది లక్షలతోఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాలబిందెల శ్రీనివాస్ నివాసంలో అతని కుమారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షులు ఎస్ఏ రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్నా సురంభ వీరన్నగౌడ్, వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు ఎస్ఏ.ఇంతియాజ్, కాతున్‌రజాక్, చిలువేరు భవాని లింగరాజు, ఎంపీటీసీ ఉమామల్లారెడ్డి, లక్ష్మణ్, మధు, పాతూరి లింగారెడ్డి, రేసు వెంకన్న, బీఎస్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు పెంపు కోసం విస్తృత ప్రణాళికలు



- జూన్ 15న 2500 ఎకరాల్లో మొక్కలు నాటాలని లక్ష్యం

అధికారుల సమీక్షలో ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి

నవ తెలంగాణ-మోత్కూర్
యాదాద్రి జిల్లాలో రైతులను చైతన్యపర్చి ఆయిల్ ఫామ్ సాగు పెంపు కోసం విస్తృత ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుపై శుక్రవారం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఆయన ఆయిల్ ఫెడ్ జిల్లా క్షేత్ర స్థాయి సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుపై చాలామంది రైతులు ఇప్పటికే అవగాహనతో సాగు చేయడానికి ముందుకు వస్తున్నారని, అలాంటి రైతులను గుర్తించి వారికి అధికారులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. వానాకాలం ప్రారంభం కాగానే జూన్ 15న ఒకేరోజు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా 2500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగుకోసం డ్రిప్ వేసుకుని సిద్ధంగా ఉన్న రైతుల వివరాలు, డీడీలు కట్టి డ్రిప్ ఇవ్వని రైతులకు వెంటనే డ్రిప్ పంపిణీ చేసి మొక్కలు నాటేందుకు వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని, రైతులకు అందుబాటులో మొక్కలు ఉంచడానికి పాలడుగులో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నర్సరీ ఏర్పాటు చేసి లక్షల మొక్కలు పెంచుతున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా రైతులను ఆయిల్ ఫామ్ సాగువైపు మళ్లించేందుకు ఆయా మండలాల్లో, గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల క్షేత్ర స్థాయి సిబ్బందికి వారి వారి కోటాలను కేటాయించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు హరీష్, జ్యోత్స్న, ఫీల్డ్ అసిస్టెంట్లు హరీష్, రజినికుమార్, కమలాకర్, మమత, మౌనిక, నర్సరీ ఇన్‌చార్జ్ పురుషోత్తం, మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారులు నర్సింహ, సురేష్, కమలాకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో అధికారుల జాయింట్ ఆపరేషన్

- ఐదో సారీ కేసులు నమోదు
- 45 మంది 15టీమ్‌లుగా
- 167 మందిపై కేసులు, రూ.9 లక్షలు జరిమానా



నవతెలంగాణ-పెద్దవూర
పెద్దవూర మండలంలోని 15 గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు 20మంది, ట్రాన్సుకో అధికారులు, సిబ్బంది 45 మంది 15 బృందాలుగా ఏర్పడి శుక్రవారం జాయింట్ ఆపరేషన్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. అక్రమంగా కరెంట్ వినియోగిస్తున్న 167 మందిని గుర్తించారు. వారిపై కేసులు నమోదు చేసి రూ.9 లక్షల అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఏడీఈ స్వాతి మాట్లాడుతూ మీటర్లు లేకుండా విద్యుత్ చౌర్యం చేస్తూ121మంది, అధిక లోడు వాడుతూ 39 మంది, మాల్ ప్రాక్టీసు చేస్తూ ఏడుగురు పట్టుపడ్డారని తెలిపారు. కాంపౌండ్ ఫెనాల్టీ కింద 2 లక్షలు, విద్యుత్ చౌర్యం కింద కింద 5 లక్షలు, అధిక లోడు వాడుతూ పట్టుబడిన వారిపై 02 లక్షలు జరిమానా విధించామన్నారు. రాత్రి వేళల్లోకూడా ముమ్మరంగా తనిఖీలు చేపట్టి అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న వారిపై కేసులతో పాటు జరిమానాల విధించనున్నామని తెలిపారు. మండలంలో ప్రత్యేక నిఘా ఉంచామని, ఈ దాడులు ఇలానే కొనసాగిస్తామని ఇప్పటికి మీటర్లు లేని వాళ్ళు డీడీలు కట్టాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ వింగ్ జ్యోతి కుమార్, తేజస్విని, ఏఈ దాసు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ధాన్యం కనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత సిబ్బందికి సూచించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల ధర్నా

నవతెలంగాణ-దామరచర్ల



వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ జిల్లా కో చైర్మెన్ పల్లా ప్రవీణ్ కుమార్, వీఆర్ఏ జేఏసీ జిల్లా కో కన్వీనర్ బొజ్జ లక్ష్మీ శ్రీనివాస్, షేక్ జానీ బాషా, బెజ్జం కళ్యాణ్, గండెల రామచంద్రయ్య, నాగిరెడ్డి లక్ష్మీ, చెన్నబోయిన నాగయ్య, విజయ్ కుమార్, కోట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిపుత్రునికి.. సాయం చేయరూ..

- పేదరికం చదువుకోవడానికి అడ్డంకి కాదు..
- అమ్మకు చేయూతగా టిఫిన్ సెంటర్లో ..
- రాత్రిపూట.. చదువు..
- ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 442 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం..
- చదువులో ప్రతిభ... ఇంజనీర్ కావాలని లక్ష్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



విధి వక్రయించి.. తండ్రి క్యాన్సర్‌తో మరణించాడు. కడు బీద పరిస్థితుల్లో చదువుకోవాలని, జీవితంలో ఇంజనీర్ కావాలనే ఏకైక లక్ష్యంతో ఇల్లు గడపడం కోసం తల్లి రోడ్డు పక్కన నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌లో సహకారం అందిస్తూ.. అనంతరం చదువు కోసం కాలేజీకి వెళ్లడం, సాయంత్రం టిఫిన్ సెంటర్‌కి కావలసిన సరుకులను మార్కెట్‌కు వెళ్లి సమకూర్చుకోవడం, సిద్ధం చేయడం చేస్తూ చదువు కొనసాగిస్తున్నాడు కోమటి మనోజ్‌కుమార్.

పేదరికం చదువుకు అడ్డంకి కాదు..

తన తండ్రి కోమటి వెంకన్న రోడ్డు పక్కన బండి పెట్టి టిఫిన్ సెంటర్ నడిపిస్తూ ఆర్థికంగా ఇంటిని లాక్కొస్తున్న క్రమంలో కరోనా విలయ తాండవం చేస్తున్న క్రమంలో ప్రభుత్వాలు విధించిన లాక్ డౌన్‌తో టిఫిన్ సెంటర్ బంద్ కావడం ఇల్లు గడవడం కష్టంగా మారింది. అప్పటివరకు ప్రయివేట్ స్కూల్లో చదువుతున్న కోమటి మనోజ్ కుమార్ పాఠశాల స్థాయిలో ఫీజు చెల్లించలేక స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చేరారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మార్గదర్శకంలో 10వ తరగతి పరీక్షల్లో 9.2 జీపీఏతో ప్రతిభ కనబరిచారు. పదవ తరగతి పూర్తి సమయానికి తండ్రికి క్యాన్సర్ వ్యాధి ఉందని వైద్యులు నిర్ధారించడంతో స్థానిక స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో చేరారు. మనోజ్ కుమార్ విద్యారంగంలో ఉన్న ఆసక్తిని గమనించిన ఆ కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ ఎలాంటి బోధన రుసుం లేకుండానే చదువుకోడానికి అవకాశం కల్పించారు.

ఉదయం, సాయంత్రం అమ్మకు చేయూతగా టిఫిన్ సెంటర్‌లో...

కాయ కష్టం చేసుకుంటూ టిఫిన్ సెంటర్‌ను నడిపిస్తున్న కోమటి వెంకన్న విధి వక్రయించి క్యాన్సర్‌తో మరణం పొందడం ఆ కుటుంబానికి భారంగా మారింది. కుటుంబ నిర్వహణ బాధ్యత తల్లి వరలక్ష్మీపై పడింది. దీంతో బీఎస్సీ చదువుతున్న తన సోదరి ఇంటర్ చదువుతున్న మనోజ్ కుమార్ అమ్మకు చేయూతగా ఉదయం ఐదు గంటల నుంచి 9 గంటల వరకు పనిచేయడం, ఆ తర్వాత కాలేజీకి వెళ్లి చదువుకోవడం సాయంత్రం తెల్లవారితే టిఫిన్ సెంటర్‌కు కావలసిన సరుకులను



సమకూర్చడం.. టిఫిన్ సెంటర్‌కు కావలసినవన్ని సిద్ధం చేయడం. అనంతరం గురువులు చెప్పిన పాఠాలను నెమరు వేసుకుంటూ రాత్రిపూట చదువును కొనసాగిస్తూ పేదరికం చదువుకు అడ్డం కాదంటూ.. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపిస్తున్నారు. నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన కోమటి మనోజ్ కుమార్ స్థానిక స్ఫూర్తి జూనియర్ కళాశాలలో గురువుల సహకారంతో ఎలాంటి బోధనా రుసుము లేకుండా కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు 442 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రతిభ చటుతున్నాడు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆటంకాలు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో భీమ్ రావ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనువనువునా ఆటంకాలే ఎదురవుతున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం లెంకలపల్లి గ్రామంలో విగ్రహ ఏర్పాటు పనులు పరిశీలించి, వివరాలు తెలుసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని పాత బస్టాండ్ ఎదురుగా దళితుల భూమిలో దళితులైన భీమ్‌రావ్ ఆశయ సాధన సమితి సభ్యులు రూపాయి రూపాయి పోగుచేసుకొని స్వచ్ఛందంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రాగా, విగ్రహ ఏర్పాటుకై పిల్లర్ల వరకు నిర్మాణ పనులు జరుగుతుండగా కుట్రపూరితంగా కొంతమంది అగ్రకులస్తుల నాయకులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది రోజులుగా పనులకు ఆటంకం జరుగుతున్న అంబేద్కర్ అందరివాడు అంటున్న నాయకులు సైతం స హకరించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్య తీసుకొని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అడ్డు వస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటుపై ఈనెల 15వ తారీకు సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీకి దళిత, గిరిజన, బీసీ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వినతి పత్రం అందజేస్తామఅన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఎలాగైనా పెట్టి తీరుతామని హెచ్చరిస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, కేవీపీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బొట్టు శివకుమార్, ఈసారపు లింగస్వామి, ఏర్పుల యాదయ్య, ఏర్పుల రమేష్, ఏర్పుల కృష్ణ, ఏర్పుల మల్లయ్య, యాదయ్య, వరికుప్పల ఇద్దయ్య, మల్లయ్య, అయితగోని పాపయ్య పాక కిరణ్, దామెర యాదయ్య, మానుపాటి అంజయ్య, కల్మెర రాములు, గ్రామ భీమ్‌రావ్ ఆశ సాధన సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడా పోటీలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుషబు గుప్తా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీలపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్-2023ను ఈనెల 15 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్ బాల్ పోటీలను మండల స్థాయిలో మే 15 నుంచి 17వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలకు అదనంగా స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ (లాంగ్ జంప్, షాట్ పుట్) పోటీలను మండల స్థాయిలో విజేతలైన టీంలకు జిల్లా స్థాయిలో మే 22 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు స్థలాలను గుర్తించాలని డీపీఓ, జిల్లా పరిషత్ సీఈఓలను ఆదేశించారు. అదే విధంగా ఫ్లెక్సీలను తయారు చేయించి మండలాలకు పంపించాలని డీపీఓ, జిల్లా పరిషత్ సీఈఓలను ఆదేశించారు. పోటీలు నిర్వహించే ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ క్యాంపులో తగిన సిబ్బంది, ఆశా వర్కర్లను కేటాయించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను, గ్లూకోజ్ సరఫరా చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా మండలాలలో ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, పీఈటీలు, టీచర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కెఆర్‌కె.ప్రసాద రావు, ఆర్‌డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి మక్బూల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ విద్యార్థులను అభినందించిన విద్యాశాఖ మంత్రి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణంలోని యాటకన్నా రెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎం.భవిత, సిహెచ్.నేహాలత, ఎం.అశోక్, ఆర్.చరణ్ తేజ్, వీ.రాహుల్ పదవ తరగతి ఫలితాలలో10 జీపీఏ సాధించారు. వారిని శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇంకా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, చదివిన సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు ఐదుగురు 10 జీపీఏ సాధించారని, పరీక్ష హాజరైన 59 మందిలో 9 జీపీఏ పైన 34 మంది, 8 జిపిఏ పైన 18 మంది, 7 జిపిఏ పైన ఇద్దరు తో 100 శాతం రిజల్ట్ సాధించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. 70 శాతం మంది విద్యార్థులు 9 జీపిఏ సాధించడం ప్రతి విద్యార్థిపై సంస్థ తీసుకునే శ్రద్ధకు నిదర్శనం అన్నారు. ఈ ఫలితాల సాధనలో కృషిచేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా మేమంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంతో కంటి చూపును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ నగేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.







కేంద్రీయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీబీఎస్ఈ శుక్రవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మిర్యాలగూడ కేంద్రియ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం 35 మంది విద్యార్థులకుగాను 35 మంది పాసయ్యారని ప్రిన్సిపల్ మినీ ముళ్లత్ తెలిపారు. మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు సాయి రామ్ చరణ్ (94.6), స్వాతి (93.6), రేవంత్ (93.2) శాతం మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడా పోటీలను అవంతిపురం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పిఈటీ, పీడీలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలకు 15 నుండి 36 సంవత్సరాలలోపు ఉండి, ఆసక్తి గల స్త్రీ, పురుషులు, ఫుట్ బాల్ క్రీడలో ఆసక్తి ఉన్న పురుష క్రీడాకారులు 14వ తేదీ లోపు ఎంపీడీవో కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో జ్యోతిలక్ష్మి, పోషయ్య, నాగేంద్రచారి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ ఉపసర్పంచ్‌గా చింతల రష్మి

నవతెలంగాణ-కట్టంగూర్



గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా 14 వ వార్డు సభ్యురాలు చింతల రష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో పోరెల్ల సునీత తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉప ఎన్నికల్లో 14 మంది వార్డు సభ్యులు సర్పంచ్ పాల్గొనగా ఉప సర్పంచ్‌గా చింతల రష్మిని మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను ప్రతిపాదించగా రెండోవార్డు సభ్యురాలు ఐతగోని సునిత బలపరిచినట్లు తెలిపారు. పోటీగా ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, సూపరిండెంట్ చలపతి, సర్పంచ్ చెనగొని సతీష్, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

16, 17న సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-కేతేపల్లి

ఈనెల 16, 17 తేదీలలో కేతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్పు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు కేతేపల్లి మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కప్పు నిర్వాణ కమిటీలో చైర్మెన్‌గా ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కన్వీనర్‌గా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మెంబర్లుగా జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, తాసిల్దార్ మధుసూదన్‌రెడ్డి ఎంఈఓ నాగయ్య, గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ వెంకటరెడ్డి , కేతేపల్లి ఎస్సై ఎం.అనిల్ రెడ్డి, పీఈటీలు అండాలు, పి.అశోక్, బి.రవి, సరిత, గణేష్ ఉన్నారు. అథ్లెటిక్స్ వాలీబాల్, కబడ్డీ, కోకో రంగాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నమని తెలిపారు. పాల్గొన దలచిన యువతి యు వకులు క్రీడాకారులు 15 తేదీలోపు తమ పేర్లను పీఈటీల వద్ద నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.



బ్రజేష్ భూషణ్ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రజేష్ భూషణ్ లైంగిక వేధింపులను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, జిల్లా అధ్యక్షులు వీరపెల్లి వెంకటేశ్వర్లు, బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళ రెజ్లర్లలపై లైంగిక వేధింపులకు ప్రధాన కారకుడైన బీజేపీ ఎంపీ బ్రజేష్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. నిందితునిపై చర్యలు తీసుకోవాలని, రెజెలర్లు ఢిల్లీ జంతర్మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం అన్నారు. నిందితులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, రవి నాయక్, వెంకటయ్య గోపి, కాశి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరీ బాధ్యత

నవతెలంగాణ-పెద్దవూర



బాలల హక్కుల పరిరక్షణ అంతరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఐతగోని రాము అన్నారు. మహిళ శిశు, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పొట్టివాణితండాలో శుక్రవారం బాలల సంరక్షణ కమిటీను ఏర్పాటు చేశారు. చైర్మెన్‌గా సర్పంచ్ రమావత్ విజయ బాలవద్దిరాజు, కన్వీనర్‌గా సీడీపీఓ గంధం పద్మావతి, 14 మంది సభ్యులతో కమిటీ నియమించారు. ఈ సందర్భంగా ఐతగోని రాము మాట్లాడారు. సమాజంలో ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న బాలలను రక్షించడానికి ఈ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం, ఉప సర్పంచ్ విజయ, అంగనివాడి టీచర్ నారాయణమ్మ, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

నవతెలంగాణ-చండూరు



గట్టుపల్ మండల కేంద్రంలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యక్రాంతమవుతుంది. గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ భూమిలో దున్నకాలు చేపడుతూ కబ్జా పెట్టేందుకు పన్నాగం పండినట్లు ప్రజలు చెబుతున్నారు. గ్రామంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చాలా కాలం క్రితం గ్రామానికి ఆనుకొని ఉన్న 12 ఎకరాల భూమిని రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ప్లాటుగా చేస్తూ అడ్డురాలు కూడా పాతారు. కానీ పంపిణీ చేపట్టలేదు. రాను రాను చాలా వరకు హద్దు రాళ్ల కనుమరుగయ్యాయి. భూమిలో కంపచెట్లు మొలిచి అధ్వానంగా మారింది. కొంత భూమిని గ్రామానికి చెందిన కొంత మంది కాజేసే పనిలో పడ్డారు. భూమిని కాపాడుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఆ గ్రామ సర్పంచ్ ఇడం రోజాను వివరణ కోరగా అధికారులు తమతో కలిసి వచ్చి హద్దులు చూపెడితే హద్దుల వెంట కంచె ఏర్పాటు చేసి భూమిని కాపాడే చర్య చేపడతామని తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం భూమిపైన కన్నేసిన వ్యక్తులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జేపీఎస్‌ల తక్షణమే క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ సెక్రెటరీలను తక్షణమే క్రమబద్ధీకరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్రటరీల సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు. ముగిసిన ప్రొబిషన్ పిరియడ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 15 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని చర్చలకు పిలువకపోవడం నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. తక్షణమే చర్చలకు పిలిచి వారు పెట్టిన న్యాయమైన డిమాండ్ల అన్నింటిని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు అంకూరి దానయ్య, పంచాయతీ సెక్రటరీల డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కనికరించండి... క్రమబద్ధీకరించండి

బతుకమ్మలతో జేపీఎస్‌ల నిరసన స్వరం

మద్దతు పలికిన బీఎస్పీ



నల్లగొండ కలెక్టరేట్ : కనికరించండి.. ఉద్యోగాలను క్రమబద్ధీకరించండి...అంటూ జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శుక్రవారంతో 15వ రోజుకు చేరుకుంది. కాగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మలతో తమ నిరసన తెలిపారు. ఈ సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూర్తి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పంబాల అనిల్ కుమార్, రాష్ట్ర జోనల్ మహిళా కన్వీనర్ ఇంద్రపల్లి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్ మాట్లాడారు. నిధులు నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ నేడు ఎవరిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గ్రామాలలో నిత్యం ప్రజల కోసం పనులు చేస్తు వారి సమస్యలను పరిష్కరిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విస్మరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం సమ్మె చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దగ్గరికి వెళ్లిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తన చేతుల్లో ఏమీ లేదని మంత్రి ఎగతాళి చేసి పంపడం సరైనది కాదన్నారు. ప్రభుత్వానికి పల్లెకు అనుసంధానంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం గుర్తించి వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మహిళ కన్వీనర్ పోకల ఎలిజబెత్, జిల్లా కార్యదర్శి కత్తుల కాన్సిరాం, అంకెపాక శ్రీనివాస్, దున్న లింగస్వామి, గోషికొండ కవిత, జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలివ్వాలి

నవతెలంగాణ-కేతెపల్లి

వీఓఏలకు గౌరవేతనం నెలకు 26000 ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. కేతపల్లిలో వివోల నిరోధిక సమ్మె శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విఓఏల కుటుంబాలు వేల దీయలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీవోఏలకు గౌరవేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.



శ్రీనయ్య మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

శ్రీనయ్య మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు.మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ముక్కర్ల శ్రీనయ్య శుక్రవారం మరణించగా ఆయన మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





పేద విద్యార్థి ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం

- చేయూతనందిస్తున్న పటేల్ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన పేద విద్యార్థి గంజి మహేష్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ ఫీజు కోసం రూ.40,000 చెక్కును టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అందజేశారు.శుక్రవారం స్థానిక తన నివాసంలో ఈ మేరకు కుటుంబసభ్యులకు ఆయన చెక్కు అందజేసి మాట్లాడారు.బాలెంల గ్రామానికి చెందిన పేద కుటుంబం భద్రయ్య, అంజమ్మ దంపతుల కుమారుడు గంజి మహేష్ ఇంజనీరింగ్ విద్య కోసం నాలుగేండ్లుగా పటేల్ శ్రీధర్‌రెడ్డి తమ స్వంత నిధులతో ఆర్థిక సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు.అనేక ఏండ్ల నుండి స్ప్రెడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా సహాయం తన అన్న శ్రీధర్‌రెడ్డి అందజేస్తున్నారని తెలిపారు.గడచిన మూడు సంవత్సరాల లో రూ.50వేలు మహేష్ ఫీజుల కోసం ఇచ్చారన్నారు.ఫైనలియర్ ఫీజు కోసం రూ.40వేల చెక్కును అందజేశారన్నారు.



ప్రాణదాతలు నర్సులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

.ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మ దినోత్సవ సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మెడికల్ అండ్ పబ్లిక్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ మాట్లాడుతూ వివిధ జబ్బులతో ఆస్పత్రిలో చేరిన వారికి కోలుకొని తిరిగి ఇంటికి వెళ్లే వరకు వెన్నంటి ఉండే ప్రాణదాతలు నర్సులేనన్నారు.కరోనా వంటి కష్టకాలంలో తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ నర్సులు అందించిన సేవలు ఎప్పటికీ సమాజం మరువదన్నారు.ఈ కార్యక్రమంలో శాంతకుమారి, లక్ష్మీ, వినోద, మాధవి, స్వాతి, నవీన్, ఆశవు భూపాల్‌రెడ్డి, ప్రశాంతి,తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

- ఆర్డీఓ రాజేంద్రకుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని జిల్లా రెవెన్యూ అధికారి కే.రాజేంద్రకుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక సద్దలచెరువు ట్యాంకుబండ్‌పై నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై తోడ్పడాలని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణకు అందరం సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ ఏఈ బి.శంకర్, మెప్మాపీడీ రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని యాసంగి వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, నార్కెట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాల రైతులు యాసంగి పంటను అమ్ముకోవటానికి వచ్చి దాదాపు 2 నెలలు అవుతున్న కొనుగోలు ఇంకా పూర్తి కాక పోవటం నిజంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. కొనుగోళ్లు జరగక అకాల వర్షాలతో అరిగోస పడుతున్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు చోద్యం చూడటం దారుణమన్నారు. ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వ మాటలు మాటలకే ప్రరిమితం అయ్యాయని, క్షేత్రస్థాయిలో రైతులకు చుక్కలు కనబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ ఉన్నదనే నెపంతో బస్తాకు 2 నుండి 5 కిలోలు కోతలు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులను ఆదుకోవాల్సిన ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఈ సమావేశంలో ఎండి.యూసుఫ్, వంటెపాక సతీష్, చెనగొని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్, వంటెపాక నక్షత్ పాల్గొన్నారు.

నర్సింగ్ సిబ్బందివి..అమ్మ లాంటి సేవలు

- వైద్యరంగంలో కీలక పాత్ర నర్సులదే
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అమ్మ తర్వాత అంతటి సేవలందిస్తున్న ఘనత సమాజంలో నర్సింగ్ సిబ్బందిదే అని.. వైద్యరంగంలో కీలక పాత్ర పోషిస్తూ ఆరోగ్య రక్షణలో వారు ఎనలేని తోడ్పాటునందిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు. కరోనా సమయంలోను వారి సేవలు అమోగమైనవని.. ఆసమయంలో మన సూర్యాపేట వైద్య సేవలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై నర్సుల వృత్తికి గౌరవాన్ని తీసుకువచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పిచి మాట్లాడారు.పేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంచాలనాత్మకంగా ప్రసాదించిన మెడికల్ కళాశాలతో మెరుగైన వైద్యం, వైద్య విద్య మరింత చేరువయ్యాయన్నారు.ప్రారంభం నాటి నుంచి అద్భుతమైన సేవలందిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు.ఇప్పటికే ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కాభవనం పూర్తయిందని త్వరలోనే నర్సింగ్‌తో పాటు అన్ని పక్కా భవనాలు నిర్మించుకుందామని పేర్కొన్నారు.సూర్యాపేటలో చదువుతున్న నర్సింగ్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా సేవలందించాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం అహర్నిశలు కష్టపడి చదవి వారి కుటుంబాలకు, పేట కళాశాలకు మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఈ వేడుకల్లో డీఎంహెచ్ఓ కోటాచలం, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరెంటెండెంట్ దండ మురళీధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శారదాదేవి, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

వేసవిలో చేపల మరణాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామీణ చెరువులలో చేపల పెంపకం చేస్తున్న రైతులు వేసవిలో ఆక్సిజన్ లేమి వల్ల కలిగే చేపల మరణాలపై అప్రమత్తంగా ఉండాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమార్ అన్నారు. మండలపరిధిలోని లింగాల గ్రామంలోని ఎర్ర చెరువులో ఆక్సిజన్ లోపం వల్ల మరణించిన చేపలను శుక్రవారం పరిశీలించి నివారణకు పలు సూచనలు చేశారు. నీటి కలుపు మొక్కలు అధికంగా ఉన్న చెరువులలో రాత్రి పూట బొగ్గు పులుసు వాయువులు విడులవుతాయన్నారు.తద్వారా వేసవిలో రాత్రి సమయంలో చెరువులలో ఆక్సిజన్ విలువలు క్రమంగా తగ్గుతూ తెల్లవారు జామున 3-4 గంటలకు 2 పీపీఎం కన్నా తగ్గి పోయి చేపల శ్వాసక్రియ సక్రమంగా జరుగక చేపలు నీటి ఉపరితలానికి వచ్చి నోరు పైకి ఎత్తి ఆక్సిజన్ కోసం గాలిని పీలుస్తూ ఉంటాయన్నారు. బాగా ఎండలు కాచి ఒకసారి మబ్బులు పట్టినప్పుడు ఆక్సిజన్ విలువలు గణనీయంగా తగ్గి 1 పీపీఎం కన్నా తక్కువైనప్పుడు చేపలు మరింత ఒత్తిడికి గురై అధిక సంఖ్యలో మరణిస్తాయన్నారు. దీని వల్ల చేపల రైతులకు భారీ నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు.నివారణకు తక్కువ సాంద్రతలో చేపల సాగు చేపట్టడం, చెరువులలో పెరిగే ముళ్ళ నాచు, నీటి కలుపు మొక్కలు వీలైనంత వరకు తొలగించుకోవడం, సేంద్రీయ,రసాయన ఎరువులు తగు మోతాదులో మాత్రమే చల్లుకోవాలన్నారు. హైడ్రోజన్‌పెరాక్సైడ్ 500-1000 మిల్లీ లేదా కాల్షియం పెరాక్సైడ్ 500 గ్రాములు ఎకరాకు లేదా గుల్లసున్నం 30 కేజీలు ఎకరాకు చొప్పున చల్లి నీటి మార్పిడి , నీటిని ఎత్తి పోయడం మొదలగు చర్యల వల్ల చేపల మరణాలను తగ్గించుకోవచ్చన్నారు.ఈ పర్యటనలో కేవీకే శాస్త్రవేత్తలు నరేష్, ఏ కిరణ్, రైతులురణపంగ దుర్గయ్య, మామిడి శ్రీధర్, జానయ్య, సోమయ్య, సైదులు, రాంబాబు, ప్రణయ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-తుంగతుర్తి

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ అన్నారు.శుక్రవారం మండల వైద్యాధికారి నాగునాయక్‌తో కలిసి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమన్నారు.ప్రతి ఒక్కరూ కంటి వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.అంధత్వ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మాజీ వైస్‌ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,అండెం వెంకట్‌రెడ్డి, గోపగాని శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ ప్రణవి, ఆప్తాలమిక్ ఆఫీసర్ నవిపాషా,పీహెచ్ఎన్ సైదమ్మ, ఏఎన్ఎంలు రజిత, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య,చారి, యాదగిరి,డాటా ఎంట్రీ ఆపరేటర్ సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ, ఉమ,కళమ్మ భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ సాంకేతిక దినోత్సవం



- చైర్మెన్ మహ్మద్ నజీరుద్దీన్

నవతెలంగాణ-కోదాదరూరల్

సనా ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ సాంకేతిక దినోత్సవం బీటెక్ విద్యార్థులచే ఘనంగా శుక్రవారం నిర్వహించారు.సనా ఇంజనీరింగ్ కాలేజీ చైర్మెన్ మహ్మద్ నజీరుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సాంకేతిక ప్రాజెక్టులు నూతన ఆవిష్కరణలు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ సాధించి విద్యార్థులు గొప్ప పేరు తెచ్చుకోవాలన్నారు.స్థిరమైన భవిష్యత్ కోసం సైన్స్అండ్ టెక్నాలజీలలో విద్యార్థులు సమగ్ర విధానం అవలంబించుకోవాలన్నారు.భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవానికి ముఖ్యమైన చారిత్రక ప్రాముఖ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సనా ప్రిన్సిపాల్ పెరుమళ్ళ గాంధీ, వైస్‌ప్రిన్సిపాల్ ఇర్ఫాన్,రఫీ, ప్రముఖ సాంకేతిక సలహాదారులు మేకల రామారావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులను బెదిరించడం సరికాదు

- మరో ఆరు నెలల్లో కేసీఆర్ ఫామ్ హౌస్‌కు
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉద్యోగులను బెదిరించడం సరికాదని, మరో ఆరునెలల్లో రాష్ట్ర ప్రజలే కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కు పంపిస్తారని గుర్తుంచుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లాకేంద్రంలో శుక్రవారం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల శిబిరాన్ని సందర్శించి ఆయన సంఘీభావం తెలిపి ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ఉద్యమాలలో అరెస్టు కాకుండా జైళ్లకు వెళ్లలేదా అని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే తమ కలలు ఫలిస్తాయనుకున్న నిరుద్యోగులు,ప్రస్తుత కేసీఆర్ పాలనలో తమ ఆశలు అడియాశల య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చకపోగా సమ్మె విరమించకుంటే, మీ అంతు చూస్తామని బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. సంవత్సరాల తరబడి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకపోగా 9,355 గ్రామపంచాయతీ కార్యదర్శుల పోస్టులకు 8 లక్షల మంది అభ్యర్థులు పోటీపడి, సివిల్స్ పరీక్షలలో లాగా నెగిటివ్ మార్క్స్ విధానం పెట్టినప్పటికీ, కష్టపడి అర్హత సాధించిన ఉద్యోగులకు శాశ్వతఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు.3 సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్ తర్వాత రెగ్యులర్ చేస్తామని చెప్పినకేసీఆర్‌మరో సంవత్సరం ప్రొబేషనరీ పీరియడ్ పెంచి కార్యదర్శులతో వెట్టి చేయించారని మండిపడ్డారు.నాలుగేండ్లు పూర్తయిన అయిన వారిని రెగ్యులర్ చేయకపోవడం దారుణమన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ నెరవేరేవరకు కాంగ్రెస్ పక్షాన కార్యదర్శుల పోరాటానికి మద్దతు ఇస్తామని ప్రకటించారు.అనంతరం కాంగ్రెస్ పక్షాన గ్రామపంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామినాయుడు, గట్టు శ్రీనివాస్, షఫీఉల్లా, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సన్ షైన్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చండూరు

ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో రాష్ట్రస్థాయి 10 జీపీఎస్ సాధించిన సన్ షైన్ పాఠశాల విద్యార్థులు బీ.నవ్య శ్రీ, ఆర్.సాయిచందనలను శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శాలువాలు కప్పి మెమెంటోలను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే విధమైన చదువును కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, లతీఫ్ పాషా పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు రోజు రూ.600 ఇవ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని ఆయన సందర్శించారు.కూలీలు ఎదుర్కుంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను నిత్యం పెంచుతూ సామాన్యులపై పెనుభారం పెంచుతున్నాయన్నారు.ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్నాయన్నారు.కూలీలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, స్థలాలు, ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు.ఎండలు తీవ్రత పెరుగుతున్నందున ఉపాధికూలీలు పని చేసే చోట టెంట్, మంచినీళ్లు,మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బందెల అబ్రహం, వెంకటయ్య, పెరుమండ్ల సోమక్క, గద్దల రజిత, సరోజన, జానయ్య, గాజుల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

16న జిల్లా ఆదరణ కోర్టు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 16వ తేదీన హుజూర్‌నగర్‌కు మంజూరైన జిల్లా కోర్టును రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ బుయాన్ ప్రారంభిస్తారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇది హుజూర్‌నగర్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.హుజూర్‌నగర్, పరిసర నియోజకవర్గాల కక్షిదారులు తమ కేసుల విషయంలో వ్యయ ప్రయాసలకు లోనవుతూ దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చక్కని సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్‌రావు,జస్టిస్‌వినోద్,జస్టిస్ లక్ష్మణ్, సూర్యాపేట జిల్లా పోర్టుపోలియో జడ్జి జస్టిస్ రాధారాణి, జిల్లా ప్రధానన్యాయమూర్తి రాజగోపాల్,అదనపు జిల్లా న్యాయమూర్తి కే.కుశ, హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, జిల్లాలోని న్యాయవాదులు అత్యధిక సంఖ్యలో హాజరవుతారన్నారన్నారు.



మారోజు వీరన్న వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 16న బహుజన విప్లవ వీరుడు కులవర్గ జమిలి పోరాటాల నిర్మాత మారోజు వీరన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని కన్వీనర్ ఫత్తేపురం విజయ్‌కుమార్ కోరారు.శుక్రవారం మండల పరిధిలోని కర్విరాల, కొత్తగూడెం గ్రామాల్లో వీరన్న వర్ధంతి సందర్భంగా నిర్మించనున్న గ్రంథాలయ శంకుస్థాపనకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.మారోజు వీరన్న ఆశయ సాధన కోసం మారోజు వీరన్న అధ్యయన వేదిక నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, బుక్కరాశి తిరుపతి, మేడబోయిన వెంకన్న,ఇరుగు కృష్ణ, ఈదునూరి మహేష్, బత్తుల శ్రీకాంత్, మెంతబోయిన సింహాద్రి,పూసపల్లి భిక్షం, మంగళపల్లి నాగరాజ్, కొమ్ము కృష్ణ, చిరంజీవి, నాగరాజు,శ్రీను, వీరన్న,నరేష్, మల్లెపాక లెనిన్,మల్లయ్య,పాండవుల మహేష్,వీరాచారి,రాము, దశరథ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రపంచ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం దాత లయన్ బుక్క లక్ష్మణ్ సరస్వతి వివాహ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ హాస్పిటల్స్‌లో పని చేస్తున్న నర్సులను సన్మానించారు.దాత మార్గం ప్రేమలత ట్రస్టు ఆధ్వర్యంలో మెమోంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, క్లబ్ సభ్యులు సుందర్, గణేష్, సోమేష్, పద్మారెడ్డి, డాక్టర్ నాగనంద్, లక్ష్మణ్, డాక్టర్ రమేష్,బీడీఎస్ లయన్ సూర్యం, లయన్ బుక్కలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి విలేకరికి పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వడ్లకొండ గంగాధర్ బావ తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన అక్కినపల్లి వెంకన్న అనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ మేరకు శుక్రవారం తుంగతుర్తిలో పదవరోజు దశదినకర్మకు బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య హాజరై చిత్రపటానికి పూలమాలవేసి పరామర్శించారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో కెసిఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు ,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య ,డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు .ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన చాడ లావణ్య, నల్లభవాని, జంగా జాస్విని ,గంధ మల్ల భార్గవి ,మోత్కూరి కృష్ణమ్మ ,పైసా నవనీత, గదపాక మౌనిక లకు కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడాల అనిత అంజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, వార్డు సభ్యులు జంగా పరశురాములు ,తోడేటి నరేందర్, గుర్రాల బాలరాజు, వీఆర్ఏ సంపత్ పాల్గొన్నారు.

పల్లెదవాఖాన తెరవండి సారూ..

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పల్లె దావఖానా డాక్టర్లను నియమకం చేసింది. శుక్రవారం పల్లెదావఖానను 11గంటలు దాటినా తెరవకపోవడంతో చూపించుకోవడానికి వచ్చిన రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలేరు మండలంలో ఏడు సబ్ సెంటర్లకు గాను కొల్లూరుకు లేక పోగా మిగతా ఆరు సబ్ సెంటర్లలో పల్లె దావకాణా డాక్టర్లను నియమించారు. డాక్టర్లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సబ్ సెంటర్‌లో ఉండాలి. కానీ ఏ ఒక్కరూ కూడా సమయానికి రాకపోగా సబ్ సెంటర్లకు రావాలంటే మొఖం చాటేసుకుంటున్నారని గ్రామ ప్రజలు చెబుతున్నారు. పల్లె దావఖానా డాక్టర్ తో పాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉదయం సెంటర్ కు వచ్చి సాయంత్రం వరకు ఉండి వెళ్లిపోవాలి. కానీ ఏ ఒక్క సెంటర్ కూడా సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆవేదనతో చెబుతున్నారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లలేక పల్లె దావకా నలో ఏర్పాటు చేసిన డాక్టర్ తోనే వైద్యం చేయించుకుందామని అనుకున్న వారు సమయానికి



రాకపోవడం బాధాకరమంటున్నారు.

11 దాటిన పల్లె దావకాన తెరువలే.

మండలంలోని గొలనుకొండ గ్రామంలో శుక్రవారం ఉదయం 11 దాటిన పల్లె దావకాన తెరవకపోవడంతో గ్రామంలో ఉండే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈ ఒక్కరోజు కాదు రోజు కూడా తిరగడం లేదని గ్రామస్తులు అంటున్నారు మా గ్రామం కాకుండా ఏ గ్రామంలో కూడా పల్లె దావకాన డాక్టర్లు ఉంటారని సమాచారం లేదంటున్నారు. కనీసం డోర్ తీయకుండా ఉండడం అది చూసిన రోగులు వెనక్కి మళ్లిపోతున్నారు.

లేటుగా వస్తున్నారు...
సమయానికి రమ్మని చెబుతా
సారాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవీన్ కుమార్

మండలం నుండి గ్రామానికి రావాలంటే ఆటో ద్వారా రావాల్సి వస్తుంది. అందుకే లేటుగా వస్తున్నారు. ఆశ వర్కర్లు ట్రైనింగ్‌కు వెళ్లారు. ముందు ముందు సమయా పాలన పాటించమని చెబుతా. ఎక్కడ సమస్య రాకుండా చూసుకుంటా.



ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

- సింగిల్ విండో చైర్మెన్ బాలనర్సయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని, ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని సింగిల్ విండో చైర్మెన్ గుడే బాల్ నరసయ్య అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు అకాల వర్షం వల్ల ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. పండించిన ధాన్యం నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు తుమ్మల నరసింహ, తుమ్మల కుమార్, అమూల్ రెడ్డి, సందీప్ రెడ్డి, వరిగంటి నరసింహ, నాయకులు పాల్గొన్నారు.



నర్సుల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా ఏరియా హాస్పిటల్ ఆస్పత్రిలో పదిమంది నర్సులకు శాలువా మెమోంటో సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, సుజాత, జయమ్మ , లక్ష్మమ్మ, విజయ కుమారి, సంతోషిమాత, పార్వతాలు, సుమతి, మయూర, శివకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పడమటి జగన్మోహన్ రెడ్డి, ఎన్నిక అధ్యక్షులు తాటిపల్లి రవీందర్, డైరెక్టర్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్.: మండలంలోని శారాజుపేట పిహెచ్సి సెంటర్లో అంతర్జాతీయ నర్సిల దినోత్సవం డాక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నర్సులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనుజ ,శ్రీలత, సురేఖ ,జయమ్మ ,కవిత రెడ్డి ,నిర్మల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని పీఏసీఎస్ ఆఫీసులో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల విస్తరణ అధికారి పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కిలోల జిలుగు ప్యాకెట్ 843 రూపాయలకు వస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్ పురం -టేకుల సోమవారం గ్రామాల మధ్యన అధ్వానంగా మారిన బీటి రోడ్డును వెంటనే నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యుడు చీర్క శ్రీశైలం రెడ్డి డిమాండ్ చేశారు. హిల్వాన్‌పురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుంతలమయమైన రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ప్రజలుగ ంతలమాయమైన రోడ్డుపై రాకపోకలు సాగించడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి రాగీరు కృష్ణస్వామి,రేపాక ముత్యాలు,గ్రామస్థులు ఏలిమినేటి మల్లారెడ్డి,గడ్డమీది దనుంజయ్య,గంగాదారి నర్సింహ,ఏనుగు మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.మూడు లక్షల విలువగల మేకలు అవహరణ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కందిగడ్డ తండా కు చెందిన గుగులోతు రవికి చెందిన 22 మేకలు , రెండు గోర్లు దొంగతనానికి గురైన ఘటన బుధవారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బుధవారం రాత్రి యధావిధిగా రవి తన మేకలు, గొర్లను బావి దగ్గర కొట్టంలోకి పంపించి కందిగడ్డ తండాలోని తన ఇంటికి వెళ్ళిపోయాడు. మరుసటి రోజు ఉదయం వచ్చేసరికి కొట్టం లో మేకలు, గొర్రెలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకున్నారు. సుమారు మూడు లక్షల విలువగల గొర్రెలు మేకలు అమ్ముకొని వచ్చిన డబ్బులతో తన కూతురు పెళ్లి చేద్దామనుకునేలోపే ఇలా జరగడం ఆ కుటుంబానికి తీవ్ర వేదన మిగిల్చింది. దర్యాప్తు ముమ్మరం చేసి తన జీవాలను తిరిగి అప్పజెప్పాలని బాధితులు వేడుకుంటున్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన పిల్లి శ్రీను ,గ్యారా రామస్వామి కుటుంబ సభ్యులను శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షురాలు దీప ,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ ,పాల సెంటర్ డైరెక్టర్ దార సురేష్, నాయకులు గణేష్ ,యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు

పాడి గేదె మృతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన శుక్రవారం ఆలేరు మండలం గొలనుకొండలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొండబోయిన మహేష్ పాడి గేదె మేత మేయడానికి వెళ్లి ట్రాన్స్ ఫారం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేల ఉంటుంది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రొద్ద అంజయ్య ప్రథమవర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులురొద్ద అంజయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా అంజయ్య పనిచేస్తూ నిత్యం పేద వ్యవసాయ కార్మికుల కూలీల కోసం పోరాటాలు నిర్వహించామయన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా చౌటుప్పల్ ప్రాంతంలో పనిచేస్తూ నిత్యం పేద ప్రజల కోసం పోరాడ వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బోడో భాగ్య, పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నం పట్ల కృష్ణ పాల్గొన్నారు.

18న గిరిజన నేతల రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



నవసమాజ నిర్మాణంతో పాటు, రాజ్యాధికారం కోసం బంజారాలు, గిరిజనులు ఏకం కావాల్సిన అవసరం ఉందని అందుకోసం యాదాద్రి భువనగిరి జిల్లాలోని గిరిజన సమస్యలపై ఈనెల 18న గిరిజన నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అద్యక్షులు కిషన్ నాయక్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గిరిజన ప్రజలను మేలుకొల్పడానికి, , గిరిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూడిన డిమాండ్ తో పాటూ, ఇతర గిరిజన సమస్యల పై జిల్లా కేంద్రం లోనీ ప్రభుత్వ రహదారి బంగ్లాలో ఉదయం 11 గంటలకు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలోప్రధాన కార్యదర్శి కెతావత్ సోమ్లాల్ నాయక్, కార్యదర్శి బానోతు సురేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు బిక్షపతి నాయక్, 32వ వార్డు కౌన్సిలర్ బానోతు వెంకట్ నాయక్, కేతావత్ తిరుపతి నాయక్, జానయ్య, బానోతు శక్రునాయక్ పాల్గొన్నారు

సంఘమిత్ర సేవాసమితి ద్వారా కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



సంఘమిత్ర సేవా సమితిద్వారా ఆలేరు పట్టణం నుండి శుక్రవారం కంటి సమస్యలతో బాధపడుతున్న 25 మందిని హైదరాబాదులోని కంటి ఆసుపత్రిలో ఆపరేరషన్ చేయించడానికి తీసుకెళ్తున్నట్టు సంఘమిత్ర సేవా సమితి చైర్మెన్ బోట్ల సంపత్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ గతంలో 22 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఆపరేషన్ చేయించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సహాయ కార్యదర్శి క%శీ%తుల శంకర్, వడ్డేమాన్ కిషన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు..

ఘనంగా కంతమహేశ్వరస్వామి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- అడ్డగూడూరు



మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో శుక్రవారం ఘనంగా కంతమహేశ్వరస్వామి ప్రతిష్ఠాపన నిర్వహించారు. కంతమహేశ్వరస్వామి దేవాలయం దాతగా గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ , టీపీసీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మధుయాష్కీ గౌడ్ సహకారంతో నిర్మించారు. కంతమహేశ్వరస్వామి పండుగ 10న బుధవారం నుండి 14 వరకు పూజలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఉదయం యంత్ర ప్రతిష్ఠాపన చేసి మధ్యాహ్నం జలాబిషేకం చేసి విగ్రహాలు ప్రతిష్ఠాపన చేశారు. శనివారం బోనాలు, గంపలతో నైవేద్యం కులదైవాలకు సమర్పించి ఆదివారం బందుమిత్రులతో విందు చేయనున్నారు . ఈకార్యక్రమంలో ఆలయ దాత నారగోని అంజయ్య గౌడ్ ,పెద్ద గౌడ్ బండి భద్రయ్య ,సారగౌడ్ బొమ్మగాని ఉప్పలయ్య, గౌడసంఘం ఆలయ కమిటీ పెద్దలుపాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

- ఎస్‌హెచ్ఓ వెంకటశ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆలేరు ఎస్ హెచ్ ఓ , ఎస్ ఐ వెంకట శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. ఇటీవల నూతనంగా ఎస్ హెచ్ఓ, ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అపరిచితుల వ్యక్తుల పట్ల ఆలేరు పట్టణ ,మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆలేరు పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో అనుమానితులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో , చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పట్టణం ,గ్రామాలలో శాంతి భద్రతాల పర్యవేక్షణకు, ప్రజా ప్రతినిధులు వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు పగటివేలలో వివిధ వస్తువుల అమ్ముతూ పరిస్థితులు గమనిస్తారన్నారు.ఇళ్లలో విలువైన వస్తువులు నగదు ఉంచుకోవద్దని తగిన విధంగా భద్రపరుచుకోవాలి అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణంలోని వివిధ వార్డులు, మండలంలోని వివిధ గ్రామాలు స్వీయ రక్షణలో ఉంటాయన్నారు. పది సీసీ కెమెరాలు తగ్గకుండా ఆయా వార్డులు, కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. వాహనాలు నడిపేవారు అతివేగంగా వెళ్ళవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఆలేరు పట్టణం మండలంలోని గ్రామాల్లో మొబైల్ పెట్రోలింగ్ , శాంతి భద్రతల కొరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

వర్షాలతో దెబ్బతిన్న కల్వర్టులు ,బ్రిడ్జిలపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరిరూరల్



జిల్లాలో గత వారం వర్షం కారణంగా దెబ్బతిన్న కల్వర్టులు, బ్రిడ్జిలు వాటి స్థితిగతులపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కాగా వర్షాల సందర్భంగా బ్రిడ్జిల నిర్మాణంపై ఆరా తీశారు. జిల్లాలో అన్ని పథకముల కింద నడుస్తున్న పనులను తరగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, రోడ్డు భవనాల శాఖ ఈఈ శంకరయ్య, పంచాయతీరాజ్ శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీకనకదుర్గ దేవి 8వ వార్షికోత్సవం కరపత్రం విడుదల

నవతెలంగాణ -ఆలేరుటౌన్



శ్రీ కనకదుర్గాదేవి 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం ఆలయ ప్రాంగణంలో పట్టణ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడి సమక్షంలో కరపత్రం ఆవిష్కరించారు. నాలుగు రోజులపాటు నిర్వహించే వార్షికోత్సవం కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి. 28వ తేదీ ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గణపతి పూజ , పుణ్యవచనం, రిత్విక వరణం, అమ్మవారికి అభిషేకములు, కలశస్థాపన , అర్చన , తీర్థ ప్రసాద వితరణ ,సాయంత్రం 6 గంటలకు అర్చన , తీర్థ ప్రసాద వితరణ, 29 వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు నిత్య పూజ, పారాయణం, అమ్మవారి హెూమం, సాయంత్రం నాలుగు 35 నిమిషాలకు శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ కనకదుర్గాదేవి, మల్లీశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, 30వ తేదీ మంగళవారం ఉదయం నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుట, 31వ తేదీ బుధవారం రోజు బంధుమిత్రులతో వనభోజనాలు , చెట్ల కిందికి వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, మంగ నరసింహులు, యేలుగల కుమారస్వామి ,పుట్ట మల్లేశం, బేతి రాములు , అయితే వెంకటేష్, కొరుటూరి ఇస్తారి, మొరిగాడి బాలరాజు, తునికి దశరథ,దూడల రవి, బింగి నరసింహులు, అంబికా ఇంద్రదాసు , సముద్రాల శ్రీధర్, బేతి లక్ష్మణ్,ఘనగాని రాము, లక్ష్మణ్, శివ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బీఎస్పీమద్దతు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



జూనియర్ పంచాయతీ అధికారులు, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ అధికారులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు బాసాని మహేందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాత్రమే కెసిఆర్ నిరంకుశ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. అదేవిధంగా ఈ సమ్మెకు మాజీ ఎంపీ రవీందర్ నాయక్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు (అల్లం దేవి సర్పంచ్) సుర్వి యాదయ్య గౌడ్ వేర్వేరుగా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బండారు రవి వర్ధన్, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, గంధ మల్ల లింగస్వామి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు బర్రె నగేష్, నాయకులు కొంగరి బాలరాజు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన జయరాములు గౌడ్

నవతెలంగాణ- మోటకొండూర్



మోటకొండూరు గీత సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఎన్నికలునిర్వహించారు. గతంలో ఎన్నికైన పాలకవర్గాన్ని ధిక్కరిస్తూ ఎన్నికల కమిషన్ ద్వారా నిర్వహించిన ఎన్నికలలో పాల్గొని మాట తప్పిన ప్యానల్ ను ఓడిస్తూ గతంలో ఎన్నికైన పాలక వర్గాన్ని మళ్లీ గెలిపించారు. కల్లుగీత సహకార సంఘం సభ్యులందరికీ ఆ సంఘం జిల్లా కమిటీ తరుపున ఆయన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ కాలనీ కి చెందిన దోమాటి వెంకటేశం కుమారుడు దోమాటి శివ గ సౌదీలో ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటానని పైళ్ళ శేఖర్ రెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుశంగల రాజు, గంటేపాక జంగయ్య, ఎవి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం పరిశీలన

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని టేకుల సోమారం గ్రామంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మాటని పేపర్ ప్రకటనలకే పరిమితం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈ నెల 18న ఆలేరు టీఎన్జీవో భవన్లో నిర్వహిస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ,టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ ధర్మన్న 18వ వర్ధంతి సభను కరపత్రాలను శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూప్రజలు,కార్మికులు, కర్షకులు వర్ధంతి సభ హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాకూబ్ చిరబోయిన రాజయ్య, జిల్లా నాయకులు అంజయ్య ,కుర్రి సత్యనారాయణ ,పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీనాయక్ తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణము కు చెందిన చంద్ర బోయిన ప్రసన్న కుమార్(20) మాతోజు ఉమేష్ (20) %ణజీ% వర్కర్స్ ఇరువురు తమ మిత్రుడు గొండ్ర నిఖిల్ తో కలసి అతని యొక్క మోటార్ సైకిల్ పై లింగం పల్లికి వెళ్ళి తమ పని ముగించుకొని సూర్యాపేట కు వస్తూ మార్గ మధ్య లో లక్ష్మి నాయక్ తండా లో రోడ్డు ప్రక్కన చెట్లకు నీళు ళ పెట్టే ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ కు వెనుక నుండి ఢీ కొట్టడంతో బండి పై ఉన్న ముగ్గురు రోడ్డు పై పడీ గాయాలు కాగా ముగ్గురిని చికిత్స నిమిత్తం సూర్యాపేట హాస్పిటల్ కు తరలించగా ప్రసన్న కుమార్ చనిపోయినాడు, బండి నడిపిన నిఖిల్ ను చికిత్స నిమిత్తం హైదరా బాదు కు తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినాడు ప్రసన్న అన్న సాయి కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు ముందు చూసినట్లు ఎస్సై విష్ణు తెలిపారు.



ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

28 రోజులుగా సీపీఐఎంఎల్ ప్రజా పంథా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజాపోరు యాత్రకు రాష్ట్ర కమిటీ తరఫున మద్దతు తెలుపుతూ ఈ జిల్లాలో నెలకొన్న ప్రజాసమస్యలు పరిష్కరించేంతవరకు మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పోరుబాట యాత్రను ప్రారంభించి మాట్లాడారు.గత ఎనిమిది సంవత్సరాల నుండి సూర్యాపేట జిల్లాలో ప్రజలు ముఖ్యంగా పట్టణంలో ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిలో ఇండ్ల స్థలాలు లేక ఉండడానికి ఇండ్లు లేక నిలువ నీడలేని నిరుపేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వారి ఇబ్బందులు చూసి తమ పార్టీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 126లో పేదలతో కలిసి గుడిసెలు వేస్తే అధికార పార్టీ గుండాలు వారికి తోడు ఒక వామపక్ష నాయకులు కలిసి మా నాయకులపై కార్యకర్తలపై దాడులు చేశారన్నారు.వారి దాడులకు భయపడకుండా మా నాయకులు కార్యకర్తలు తిరగబడ్డారన్నారు. ఇదే విషయం కలెక్టర్‌కు, మంత్రికి తమ పార్టీఆ ధ్వర్యంలో అనేకసార్లు తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా పంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ జిల్లా నాయకులు నాగన్న, నర్సన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు రేణుక, చంద్రకళ జయమ్మ, పీవైఎల్ జిల్లా నాయకులు పరుశరాం,సునీల్,వీరబాబు, నాయకులు లక్ష్మన్న, జీవన్ , పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, శైలజ పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఉల్లాసంగా....ఉత్సాహంగా

నవతెలంగాణ-చివ్వెంల

వేసవి విడిదిలో చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు గాను రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తల్లి గుంటకండ్ల సావిత్రమ్మ పేరుతో ఏర్పడ్డ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యపేట నియోజకవర్గ పరిధిలోని విద్యార్థి యువతకు ఫౌండేషన్ చైర్మెన్ మంత్రి జగదీశ్‌రెడ్డి, సతీమణి గుంటకండ్ల సునీతా జగదీష్‌రెడ్డి క్రికెట్ కిట్లు, బ్యాడ్మింటన్ సామగ్రి పంపిణీ చేసిన విషయం విధితమే.ఈ క్రమంలోనే శు క్రవారం నియోజకవర్గ పర్యటనలో ఉన్న మంత్రి పందిబండతండా మీదుగా పోతున్నప్పుడు అక్కడి పిల్లలు ఎస్‌ఫౌండేషన్ అందజేసిన క్రికెట్ కిట్‌తో క్రికెట్ అడుతున్నప్పుడు తన కాన్వాయ్‌ను అపి మరీ ఆ చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడుతూ కాసేపు ఉల్లాసంగా... ఉత్సాహంగా మంత్రి గడిపారు.

సీపీఆర్‌తో ప్రాణం కాపాడవచ్చు

నవతెలంగాణ-కేతెపల్లి



తోటి వారు ఎవరైనా ఎప్పుడైనా ఆకస్మికంగా గుండే పోటుకు గురైనప్పుడు, సకాలంలో గుండె పోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసినట్లయితే మరణం నుంచి రక్షించుకోవచ్చు అని కేతేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన అన్నారు. కేతేపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు శుక్రవారం కేతపల్లి రైతు వేదికలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రమేష్, దిన్ దయాల్ ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ బీఎస్పీ అధికారంలోకి వస్తే ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సీఎం అవుతారని ఆ పార్టీ అధినేత్రి మాయావతి ప్రకటించటం పట్ల నకిరేకల్ నియోజకవర్గ కమిటీ తరుపున హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగినన్ని రోజులు యూపీలో బీఎస్పీ గెలిచిందని తెలిపారు. ఈవీఎం ద్వారా ఎన్నికలు మొదలైనప్పటి నుంచి బీజేపీ గెలుస్తోందన్నారు. సీఎం కేసీఆర్ యూపీ పాలనను కాపీ కొట్టాలని చూశారని, తాము చేసినట్లు 3 ఎకరాల భూమి ఇవ్వలేక పోయారని విమర్శించారు. కేసీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తా అన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో గెలవనివ్వలేదని గుర్తుచేశారు. బహుజన వర్గాలకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఓ కుటుంబం తెలంగాణను దోచుకుంటుందని దుయ్యబట్టారు. ప్రగతిభవన్ మీద నీలి జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దోపిడీ దొరల నుంచి తెలంగాణను కాపాడాలని పిలుపునిచ్చారు. 213 రోజులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కూమర్ సర్ తెలంగాణలో పర్యటించారాని అధికార పార్టీ వాళ్లు ఎన్ని అడ్డంకులు పెట్టినా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి దిగ్విజయంగా పూర్తి చేశారాని తెలిపారు.

గీత కార్మిక వృత్తిని గౌరవప్రదమైన వృత్తిగా మారుస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్

గీత కార్మిక వృత్తిని గౌరవప్రదమైన వృత్తిగా మారుస్తామని గీత కార్మిక సహకార సంఘం కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు.శుక్రవారం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమావేశం మందిరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఒకప్పుడు 12 లక్షల మంది గీతా సహకార సంఘాల సొసైటీలో ఉన్న కార్మికులు నేడు 2.25 లక్షల మందికి తగ్గిపోయారన్నారు.వృత్తి పట్ల అభద్రతాభావం,బతుకు దెరువు కోల్పోవడం వంటి కారణాల వల్లే ఈ విధంగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం గీత కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గీతా కార్మిక వృత్తి గౌరవప్రదమైన వృత్తిగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్రంలో నీరా పరిశ్రమను అభివృద్ధి చేస్తుందన్నారు.దీంతో వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.తొలి దశ మలిదశ ఉద్యమాల్లో కోదాడ ప్రాంతం పేరుగాంచిందన్నారు.2009 లో చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యమ సమావేశం నిర్వహించామని ఇక్కడి ప్రాంతంలో ఉన్నవారు ఉద్యమాల్లో కీలకంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కారింగుల అంజన్న గౌడ్,సైదయ్యగౌడ్, ఉయ్యాలనర్సయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాలలో జిల్లాటాపర్‌గా జీనియస్ విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సిబిఎస్ఈ ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన జీనియస్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచినట్లు కరస్పాండెంట్ డాక్టర్ బి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఏకైక విద్యా సంస్థ జీనియస్ అని అన్నారు. టాపర్ గా నిలిచిన వారిలో 500 మార్కులకు గాను బి నిఖిల్ రెడ్డి 478, శ్రీ వైష్ణవి 474, ఎల్ శరణ్య 473, సిహెచ్ కార్తికేయ 472, కే లోకేష్ రెడ్డి 469, జి సాయి సంకీర్తన 466, జస్వంత్ 464, వైష్ణవి 461, సాత్విక్ రెడ్డి 461, లక్ష్మీ ప్రసన్న 454, అనుష్క 454, భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన కే హరిణి 452 రెండు మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం కు, విద్యార్థుల తల్లిదండ్రులకు



కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.



గుజ్జ సంజనకు ఘనసన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన గుజ్జ సంజనను తుంగతుర్తి మున్నూరు కాపుసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శుక్రవారం సంజన ఇంటికి వెళ్లి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎల్లబోయిన భిక్షం, ఎర్ర నాగయ్య మాట్లాడుతూ ఇదే ప్రేరణతో రాబోయే కాలంలో మంచిగా చదివి,భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కాసం మల్లయ్య,ముత్యాల వెంకన్న,కోలా వెంకట్రామనర్సయ్య, పప్పుల వెంకన్న,గుజ్జ భాస్కర్,పెద్దబోయిన అజయ్ కుమార్,భగవాన్, తడకమల్ల సురేష్, నాగరాజు,కుటుంబ సభ్యులు సంజన తండ్రి వేణు, అన్నయ్య శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బైక్ కవర్లో దాచి ఉంచిన నగదు దొంగిలించిన నిందితుని కోసం మిర్యాలగూడ పోలీసులు ముమ్మర గాలింపు చేపడుతున్నారు. వివరాలు పరిశీలిస్తే ఈ నెల 3న పట్టణంలోని పోస్ట్ ఆఫీసు వద్ద హట్యా తండాకి చెందిన లావుడ్యా శంకర్ అనే రైతు తన వడ్ల బిల్లు సొమ్ము రూ. 1లక్షా 50వేల నగదును బైక్ కవర్లో ఉంచి టైర్ పంచర్ చేయిస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి డబ్బుల కవర్ దొంగిలించాడు. సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు దొంగ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. నిందితుని ఆచూకీ తెలిపిన వారికి తగు పారితోశిఖం అందజేస్తామని శుక్రవారం ప్రకటించారు. అనుమానితులు కనిపిస్తే 9966307361, 8712670149, 97054 25005 సెల్ నెంబర్లను సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.



విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

పదవ తరగతి ఫలితాలలో 10జిపి మార్కులు సాధించిన పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ10వ తరగతి ఫలితాలలో 10జిపి మార్కులు సాధించడం అభినదనియం అని ఆయన అన్నారు. ఉన్నత విద్య రాణించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు చదువులలో అధిక మార్కులు సాధించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజుకుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2020 లో కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్న సందర్భంగా వీఆర్వో వ్యవస్థ రద్దు చేసి వీఆర్ఏలకు పే స్కేల్, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాలు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని నాంపల్లి మండల వీఆర్ఏలు తహసిల్దార్ అంబటి ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అమలు కాకపోవడంతో నిరసనగా గత ఏడాది జూలై 25 న వీఆర్ఏలు నిరవదిక సమ్మె చేసిన సందర్భంగా మంత్రి కేటీఆర్ చర్చలకు పిలిచి త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ నేటి వరకు ఏ సమస్య కూడా పరిష్కారం కాకపోవడంతో నిరసనగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, చంద్రయ్య, శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నవతెలంగాణ-దేవరకొండ

విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దొడ్డి అశోక్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ నర్సిల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనిధి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావుడియా భాష, నర్సింగ్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలు ఆరోగ్య విషయాలలో అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గుండెపోటుకు గురైన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లలోపు తక్షణ సహాయంగా ఏ విధమైన ప్రాథమిక చికిత్స అందించాలన్న విషయాన్ని విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అండాలు, సిడిపిఓ అంజుం, ఎంపీఓ నాగలక్ష్మి, పిహెచ్సి వైద్యాధికారి యోగస్వి, హెచ్ఈఓ రవి, ఆరోగ్య సిబ్బంది సుకన్య, విన్యాసమ్మ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ ఎన్నిక అనంతరం హైడ్రామా

నవతెలంగాణ-కట్టంగూర్

శుక్రవారం కట్టంగూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక అనంతరం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య హైడ్రామా చోటుచేసుకుంది. గ్రామ ఉపసర్పంచిగా 14 వార్డు సభ్యురాలు చింతల రశ్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కార్యాలయం నుంచి బయటికి వస్తుండగానే బీఆర్ఎస్ నాయకులు ఆమెను వాహనంలో ఎక్కించుకున్నారు. ఆమె తాను కాంగ్రెస్ పార్టీ నుంచి సభ్యురాలుగా ఎన్నికయ్యానని కాంగ్రెస్ లోనే ఇప్పటివరకు కొనసాగుతున్నానని తెలిపారు. కాగా బిఆర్ఎస్ నాయకుల వాహనాన్ని ఉప సర్పంచ్ రశ్మి భర్త కొండల్ రెడ్డి అడ్డుకోవడంతో ఆందోళన చెలరేగింది. తన భార్యను తనకు చెప్పకుండా తీసుకువెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళనలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు యాదగిరి,రెడ్డిపల్లి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్, చెరుకు జ్యోతి తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో కోడెదూడ మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యుత్ షాక్‌తో కోడెదూడ మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని మంద్ర గ్రామంలో చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన దొండ రమేష్‌కు చెందిన కోడెదూడ రోజు మాదిరిగానే గడ్డి మేస్తూ ఉండగా గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ తీగలు తగిలి అక్కడికక్కడే కోడెదూడ మృతి చెందింది. కోడెదూడ విలువ సుమారు 45 వేల రూపాయలు ఉంటుందని రైతు పేర్కొన్నారు.

వర్షాకాలంలోపు డ్యామ్ పనులను పూర్తి చేయాలి

- ఓఅండ్ఎం ఈఎన్సీ అధికారి నాగేంద్రరావు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యామ్ 75 కోట్లతో చేపడుతున్న పనులు క్రస్ట్ గేట్లు, స్పిల్వే, గ్యాలరీ, ఎర్త్ డ్యామ్‌పై రోడ్ల నిర్మాణం తదితర పనులను వర్ష కాలంలోపు పూర్తి చేస్తామని ఓ అండ్ ఎం ఈఎన్సీ అధికారి నాగేంద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్‌లో డ్యామ్‌ను సందర్శించి 75కోట్లతో చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డ్యామ్ సంభందించిన మేజర్ పనులైన క్రస్ట్ గేట్లు, స్పిల్వే పనులు ప్రారంభమయ్యాయని, ఈ సీజన్ కల్లా పనులను పూర్తి చేయాలని డ్యామ్ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. క్రస్ట్ గేట్ల పనులు 50శాతం వరకు పూర్తయిందని, గ్యాలరీ పనులు పూర్తి స్థాయిలో పనులను చేపట్టామని, డ్యామ్ పై పెయింటింగ్ వర్క్ పనులు పూర్తైయ్యాయని తెలిపారు. ఎర్త్ డ్యామ్ పై రోడ్లను త్వరలో చేపడతామని అన్నారు.డ్యామ్ పనులను వర్షకాలం లోపు పనులను పూర్తి చేస్తామని తెలిపారు.వీరితో



పాటు సిఈ అజయ్ కుమార్, ఎస్ఈ ధర్మ నాయక్, ఈఈ మల్లికార్జున, డిఈలు పరమేష్, సుదర్శన్ , జెఈ లు కృషయ్య, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డప్పు, పియానో సమ్మర్ క్యాంప్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఉచిత డప్పు, పియానో సమ్మర్ క్యాంపును దేవరకొండ సీఐ ఎం.శంకర్, అధ్యక్షుడు ఎన్వీటీతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సేవలను అభినందిస్తూ, ఎంత డబ్బు ఖర్చు పెట్టినా కొన్ని కలలు నేర్చుకోలేం, అలాంటిది ఉచితంగా డాన్స్, కరాటే, పాలిటెక్నిక్ కోచింగ్ ,పియానో, డప్పు, ఇలాంటి కలలను పిల్లలకు నేర్పిస్తున్న మాస్టర్స్, అసోసియేషన్ సభ్యులని అభినందించారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, పంతులాల్ నాయక్, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, రాజకుమార్ రెడ్డి, ఎల్ఐసీ గిరి, కిషన్‌లాల్, కుమార్, వీవీఆర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ క్రాంతి, ఖాజా, అజయ్ చంద్ర, జయలక్ష్మి, కవిత, దీపిక, శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది నవీన్, సుదర్శన్‌రెడ్డి, వేణుగోపాల్, ఆకాష్ ,అంజి ,దినేష్, అశోక్, టిల్లు, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్సీ ఫలితాలలో నవోదయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో నిర్వహించిన సీబీఎస్సి పదవ తరగతి, ఇంటర్ పరీక్షఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. పదవతరగతిలో 75 మంది విద్యార్థులకు 75 మంది ఉత్తీర్ణత సాధించి వందశాతం ఫలితాలు సాధించారు. అలాగే ఇంటర్ సెకండియర్‌లో 65 మందికి 63 మంది ఉత్తీర్ణత సాధించారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత శుక్రవారం తెలిపారు. సీబీఎస్సి సిలబస్‌లో పదవ తరగతి విద్యార్థిని స్వర్ణ మాలిక గణితంలో నూటికి నూరు మార్కులు సాధించారు. మొత్తం 500 మార్కులకుగాను 480 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానం సాధించారని తెలిపారు. 75 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 95 నుంచి 100 మార్కులు సాధించడం చాలా అందంగా ఉందన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు రాము, వింధ్య, దినేష్ కుమార్, గణితంలో 100 కు 99 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

ఉదయ సముద్రం ప్రారంభానికి రండి...

- సీఎం కేసీఆర్‌ని ఆహ్వానించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



లక్ష ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించేందుకు నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంలలో చేపట్టిన ఉదయ సముద్రం ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతం అయిన సందర్భంగా తెలంగాణ సచివాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జూన్ చివరి వారంలో ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమానికి రావాలని సీఎం కేసీఆర్‌ని ఆయన ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రాజెక్టులు పూర్తి కోసం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసి ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేవిధంగా కృషి చేస్తున్నందుకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని సీఎం అభినందించినట్లు సమాచారం.



బీటీ రోడ్డు అధ్వానం

నవతెలంగాణ-చండూరు

గట్టుపల్, పుట్టపాక మధ్య ఉన్న బీటీ రోడ్డు అద్వానంగా మారింది. ఎక్కడికక్కడ గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల గుంతలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు అతివేగంగా, ఆదమర్చి వస్తే ఇక అంతే సంగతులు...పరలోకానికి ప్రయాణం చేయాల్సిందే. చీకట్లో వచ్చే ప్రయాణికుల పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. గట్టుప్పల్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల వాహసులు హైదరాబాదుకు వెళ్లేందుకు ఈ రోడ్డు మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. వాస్తవానికి పుట్టపాక గ్రామం నారాయణపురం మండలం పరిధిలో ఉండగా గట్టుప్పల్ మండలం నల్లగొండ జిల్లా పరిధిలో ఉంది. రోడ్డు మార్గం రెండు జిల్లాల మధ్య వారధిగా ఉంది. వెంటనే ఈ రోడ్డు మార్గాన్ని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.



భారతమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పటేల్ నగర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు లోకసాని రవికాంత్‌రెడ్డి మాతృమూర్తి లోకసాని భారతమ్మ మృతి చెందారు. శుక్రవారం టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు ఎండి. యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, నల్గొండ సాయి, నల్గొండ మహేష్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

వెంకటమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం నోములకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కుంచం సోమయ్య సోదరుడు కుంచం యాదగిరి సతీమణి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.